క్లుప్తంగా

సర్దార్ భగత్ సింగ్ నాటక పుస్తకావిష్కరణ

వీరవాసరం: రంగస్థలం విప్లవ సాంఘిక మహోజ్వల నాటక రాజం సర్దార్ భగత్ సింగ్ సాంఘిక విప్లవ నాటక పుస్తకాన్ని ఆవిష్కరించామని రచయిత లింగం సత్యనారాయణ బుధవారం తెలిపారు. భారతమాత దాస్యశృంఖలాలను ఆంగ్లేయుల నుంచి విముక్తి కోసం పోరాడిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ చరిత్ర ఆధారంగా నాటక పుస్తకాన్ని రచించామని వివరించారు. కార్యక్రమంలో కత్తుల రామ్మోహన్‌రావు, వంగ నరసింహారావు, సీహెచ్ సత్యనారాయణమూర్తి, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, గుండా రామకృష్ణ, గుడాల హరిబాబు, కబర్ది, మద్దాల వాసు, జవ్వాది దాశరధి శ్రీనివాస్, లింగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

పెనుమంట్ర: మార్టేరు గ్రామ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మార్టేరు పరిసర గ్రామాలకు చెందిన పదవతరగతి విద్యార్థులకు మార్టేరు రెడ్డి కల్యాణ మండపంలో ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి(వాసు) ప్రతిభా పరీక్షా కీను విడుదల చేశారు. ఈ పరీక్షలో 165 మంది విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో పాల్గొన్నారు. విజేతలైనవారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు లు కర్రి అనురాధ, గుడిమెట్ల లక్ష్మనరెడ్డి, నెగ్గిపూడి ఎంపీటీసీ సభ్యురాలు పెనుగొండ లక్ష్మీ, గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కర రెడ్డి, వెలగల నారాయణ రెడ్డి, తమనంపూడి ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సీఎం జగన్ అండ

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొసైటీల ద్వారా సేవలందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని ములపర్రు హిందూ ముస్లీం వ్యవసాయ సహకార పరపతి సంఘ ఛైర్ పర్సన్ యాండ్ర మంగాదేవి అన్నారు. బుధవారం సొసైటీ వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. రైతులకు సీకేసీసీ లోన్స్ రూ.75లక్షలు, ఎల్‌టీ రుణాలు రూ.26లక్షలు అందించినట్లు తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో ములపర్రు సొసైటీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పాలకవర్గ సభ్యులు కొలాటి అబ్బులు, పార్టీ నాయకులు యాండ్ర శ్రీను, ఇవ్వల పుల్లాజీ, కట్టా శ్రీనివాస్, వెలిచేటి రామలింగయ్య, యండ్ర నాగేశ్వరరావు, కట్టా శ్రవణానందం, గుత్తుల శ్రీను, కర్తకుల సుబ్రహ్మణ్యం, పుల్లిల్ల ప్రసాద్, తటవర్తి వెంకటరత్నం, , ఊటాల పెద మారయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దళితుల ఆందోళన

యలమంచిలి: మేడపాడు గ్రామంలోని అరుంధతీపేట వాసులకు తాగునీరు సక్రమంగా అందడంలేదంటూ బుధవారం సచివాలయం వద్ద ఆందోళన చేశారు. అరుంధతీపేటలోని ప్రతి ఇంటికీ కుళాయి ఇవ్వాలని, డ్రయిన్స్ కట్టాలని, చెత్త ప్రతి రోజూ సేకరించాలని, కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సర్పంచ్ గంటా శాంతకుమారి స్పందిస్తూ జల్ జీవన్ మిషన్ నిధులతో త్వరలోనే ప్రతి ఇంటికి కుళాయి ఇస్తామని, మిగిలిన సమస్యలన్నీ ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

పోడూరు: సీజనల్ వ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీఫ్లోర్‌లీడర్ గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ ఏప్రిల్ 24 వరకూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తారన్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్ కుమార్, గోపాలమిత్రలు మూర్తి, రామస్వామి, సుబ్బారావు, ఏహెచ్ఏ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు

జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్



పూలపల్లి అంబేడ్కర్ భవన్‌లో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత రుణమాఫీ చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

పాలకొల్లు అర్బన్: అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపాలనే లక్ష్యంతో వైఎస్సార్ ఆసరా పథకంలో బ్యాంక్ రుణమాఫీని సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లి అంబేడ్కర్ భవనంలో వైఎస్సార్ ఆసరా రుణమాఫీ అమలులో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్రలో ఆడపడుచులకు ఇచ్చిన హామీ మేరకు బ్యాంక్ రుణాన్ని నాలుగు విడతలు అమలు చేస్తున్నారన్నారు. మొదటి, రెండు విడతలు ఇప్పటికే ఆడపడుచుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు గుర్తు చేశారు. మూడో విడతగా మండలంలోని 13,144 మంది డ్వాక్రా మహిళలకు రూ.13.67కోట్ల చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేస్తున్నామని వివరించారు. సంక్షేమ ఫలాల లబ్ధిని మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేసి అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అబద్ధాలను కూడా నిజాలుగా నమ్మించే మాంత్రికుడని విమర్శించారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెరగడానికి సీఎం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేయడంతో మహిళలంతా పండుగ చేసుకుంటున్నారన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలతో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, వైస్ఎంపీపీలు పడవల సునీల్‌బాబు, యన్నాబత్తుల నాగేశ్వరరావు, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్ రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ ఏపీఎం కలిగితి జ్యోతిరాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మైలవరపు ప్రశాంతి పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: నరసాపురంలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగగా జరుగుతోంది. నరసాపురం మున్సిపాలిటీకి సంబంధించి బుధవారం సాయంత్రం అల్లూరి సాంస్కృతిక కేంద్ర వద్ద 1 నుంచి 15 వార్డుల్లోని డ్వాక్రా సంఘాలకు ఆసరా సొమ్ము చెక్కుల పంపిణీ చేశారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం వేదిక వద్ద డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళా కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు. అలాగే అక్కడ వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా వచ్చిన సొమ్ముతో మహిళలు తయారు చేస్తున్న ఫుడ్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన పెట్టారు. ప్రభుత్వ ఛీప్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తిలకించి మెచ్చుకున్నారు. అలాగేవైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం వేదిక ఆవరణలో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో వేసిన ముగ్గు ఆకట్టుకుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, ఆసరా, చేయూత తదితర పథకాలను ప్రతిబింభిస్తూ అందంగా ముగ్గుతీర్చిదిద్దారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముగ్గ తిలకించారు.

పోడూరులో..

పోడూరు: మహిళల ఆర్థిక సాధికారతే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. జిన్నూరులోని ఐడియల్ ఆడిటోరియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పోడూరు మండలం పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. 8 గ్రామాలకు సంబంధించి 588 గ్రూపులకు సుమారుగా 6.03 కోట్ల విలువైన చెక్కును జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ చేతులమీదుగా అక్కచెల్లెమ్మలకు అందజేశారు. అనంతరం 3వ విడత రుణమాఫీ పట్ల డ్వాక్రా మహిళలంతా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్ల తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి, జిన్నూరు సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు పాల్గొన్నారు.



జిన్నూరులో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్



నరసాపురంలో ప్రభుత్వ పథకాల పేర్లతో వేసిన ముగ్గును పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నవమి వేడుకలకు ఆలయాల ముస్తాబు

నరసాపురం రూరల్: మండలంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రామాలయాలను విద్యుత్ దీపాలను, చలువ పందిళ్లతో సిద్ధం చేశారు. వేములదీవి గ్రామం సర్దుకొడపలోని శ్రీ కోదండరామాలయంలో నవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవమి గడియలలో గురువారం ఉదయం కొప్పర్రులోని ప్రసిద్ధి చెందిన సీతారామస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రావి బ్రహ్మాజీ తెలిపారు. 31న రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మల్లెపూడి మెరక, పసలదీవి, మంగళగుంటపాలెం, సీతారాంపురం నార్త్, కొప్పర్రు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొప్పర్రులో రావి బ్రహ్మాజీలు ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మొగల్తూరు పెద్ద రామాలయం, సత్రవుపాలెం, కోట, పడమటిపాలెం, పీడీఆర్ కాంప్లెక్స్, కుక్కలవారితోట, గుంట పల్లవపాలెం, పెద్దపల్లవపాలెం గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నవమి వేడుకలు అనంతరం పలు చోట్ల భారీ అన్న సమారాధన ఏర్పాట్లు చేస్తున్నారు. మొగల్తూరు పెద్ద రామాలయంలో రాములవారిని పెండ్లి కుమారుడిగా అలంకరించారు.

పెండ్లి కుమారుడిగా శ్రీరాముడు

పాలకొల్లు సెంట్రల్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో ఉన్న రామాలయాల్లో ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. స్థానిక బుధవారపు వీధిలో కొలువై ఉన్న శ్రీ రామాలయంలో శ్రీరాముడిని పెళ్లికొడుకును చేశారు. గురువారం మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో స్వామివారి కల్యాణం జరగనుందని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయంత్రం మహిళలు రామాలయంలో పారాయణం చేశారు.

రికార్డుల తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి



ఉపాధి పనులు సామాజిక తనిఖీ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి

పాలకొల్లు అర్బన్: మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనుల రికార్డులను పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి కోరారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 21-22 సంవత్సరాలకు సంబంధించి ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ మండల స్థాయిలో నిర్వహించిన సభకు ఎంపీపీ కనకలక్ష్మి అధ్యక్షత వహించి పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ స్థలాల్లో నాటిన వివిధ ఫల వృక్షాలు చనిపోయినట్లయితే వాటి స్థానంలో మరలా మొక్కలు నాటాలని ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్‌టీవీ రాజేశ్వరరావు సూచించారు. ఏప్రిల్ 21 నుంచి మార్చి 2 వరకూ మండలంలోని 27 గ్రామాలకు సంబంధించి 657 పనులు నిర్వహించారు. ఈ పనులకు రూ.3.90 కోట్లు ఖర్చు చేశారు. అలాగే పంచాయతీరాజ్‌కి సంబంధించి 49 పనులకు గాను రూ.5.08 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ పథకంలో 5 పాఠశాలలకు రూ.9.08 లక్షలు ఖర్చు చేశారు. ఉపాధి హామీ పనులు చేసి సంబంధిత పని వద్ద బోర్డులు ప్రదర్శించనందుకు గాను రూ.6 లక్షలు రికవరీకి సిఫార్సు చేసినట్లు ఆడిట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ షేక్ అమర్ షరీఫ్, హౌసింగ్, పీఆర్ ఏఈలు కె శ్రీనివాస్, కె శామ్యూల్ పాల్గొన్నారు.

ఏకాంబరేశ్వరునికి అన్నాభిషేకం

పెనుగొండ: స్థానిక కంచి కామాక్షీ ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అన్నాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకుడు కొండవీటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు అభిషేకాలు నిర్వహించారు. దీంతో పాటు వసంతరాత్రుల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారికి పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి శోభాయాత్ర

పాలకొల్లు సెంట్రల్: శ్రీరామనవమి సందర్భంగా బుధవారం స్థానిక ధర్మ పరిరక్షణా సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. హౌసింగ్ బోర్డు కాలనీ రామాలయం నుంచి ప్రారంభమైన శ్రీరామనవమి శోభాయాత్ర బైక్ ర్యాలీ పట్టణ ప్రధాన వీధిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ర్యాలీ మార్గంలో ఉన్న రామాలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి యాత్రను కొనసాగించారు. వెలమగూడెం రామాలయం వద్ద యాత్రను ముగించారు. ఈ సందర్భంగా ధర్మ పరిరక్షణా సమితి అధ్యక్షులు గాదె వెంకన్న మాట్లాడుతూ గురువారం శ్రీరామనవమి పురస్కరించుకుని పట్టణంలో ఉన్న రామాలయాలకు స్వామివారికి పట్టువస్త్రాలు, అమ్మవారికి పసుపు, కుంకుమ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ సభ్యులు కె.వి.ఎల్ నరసింహరాజు, సునీత, అఖిల్, భరత్, సమితి ట్రెజరర్ శీరం కృష్ణ, సభ్యులు కె.వి కృష్ణవర్మ, జక్కంపూడి కుమార్, పెదగోపురం, కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టీ చైర్మన్లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, ధనాని సూర్యప్రకాష్, రేపూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు

పెనుగొండ: గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పెనుగొండ ఏడవ వార్డులో డ్రెయినేజీ సమస్యను మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు స్థానికులు విన్నవించకోవడంతో సత్వరం ప్రతిపాదనలు చేసి మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో బుధవారం అధికారులు సమస్యను పరిశీలించి ప్రతిపాదనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ప్రతిబింబించేలా కౌన్సిల్ సమావేశాలు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ఎమ్మెల్సీలుగా నూతనంగా ఎన్నికైన కవురు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్‌లను కౌన్సిల్ తరఫున ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో సత్కరిస్తున్న దృశ్యం

నరసాపురం: ప్రజా సమస్యలు ప్రతిబింబించేలా కౌన్సిల్ సమావేశాలు సాగాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. బుధవారం జరిగిన నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో కొన్ని అంశాల చర్చ సందర్భంగా కొందరు కౌన్సిలర్లు వాగ్వివాదాలకు దిగడంపై ముదునూరి కలుగుజేసుకుని మాట్లాడారు. గొడవల వల్ల సమస్యలు పరిష్కారం కావని సభ్యులు గుర్తించాలని చెప్పారు. వార్డుల్లో సమస్యలపై అర్థవంతమైన చర్చలు చేయడం ద్వారా ప్రజలకు ఉపయోగం ఉంటుందన్నారు. స్వపక్ష, విపక్ష అనే భేదం లేదని ఏపార్టీ సభ్యుడు ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఎలాంటి ప్రశ్నలు వేసినా అధికారులు సమాధానం చెప్పాలని ఆదేశించారు. పట్టణంలో మంచినీటి పైప్‌లైన్స్ ప్రక్షాళనకు ప్రత్యేక ప్రాజెక్ట్ తెచ్చామన్నారు. అలాగే డ్రైయినేజీ వ్యవస్థ ప్రక్షాళనకు రూ.230 కోట్లతో మరో ప్రాజెక్ట్ తెచ్చామని, మొదటి విడతగా రూ.80 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ప్రత్యేక గ్రాంట్స్ ప్రభుత్వం నుంచి తెస్తున్నామని చెప్పారు. పన్నుల ద్వారా వస్తున్న ఆదాయాన్ని వీధి లైట్లు, పారిశుద్ధ్యం వంటి కనీస అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి ఉపయోగించుకోవాలని చూసించారు.

అలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు

పలు వార్డుల్లో కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులకు టెండర్లు వేసి పనులు మాత్రం చేయడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. దీనిపై కూడా ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ఘాటుగా స్పందించారు. అలాంటి కాంట్రాక్టర్లను ఎందుకు ఉపేక్షిస్తున్నారని మున్సిపల్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై మళ్లీ ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. పట్టణంలోని ఎండు చేపల మార్కెట్ వద్ద మున్సిపల్ స్థలం ఆక్రమణ విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని కౌన్సిలర్ ద్వారా గంగా భవానీ ఆరోపించారు. వైఎస్సార్ నగర్ ప్రాంతంలో మున్సిపల్ స్థలం ఆక్రమణపై వన్నెంరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. టౌన్‌ప్లానింగ్ సెక్షన్ పనితీరు అధ్వానంగా ఉందని, కనీస సమాచారం, పరిజ్ఞానం లేకుండా కౌన్సిల్‌ను తప్పుదారి పట్టిస్తున్నారని కో-ఆప్షన్ సభ్యుడు వైకేఎస్, కేసరి గంగరాజు గ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ కూడా అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలకు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు.

ప్రాధాన్యతాక్రమంలో పనులు చేయాలి

పట్టణంలో వీధిలైట్లు, పారిశుద్యం, మంచి నీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులు చేయాలని వైస్ చైర్మన్‌లు కామన నాగిని, కొత్తపల్లి నాని సూచించారు. సభ్యులు పతివాడ పద్మ, కావలి రామసీత, కస్తూరి ఇందిరాదేవి, సోమరాజు దుర్గా భవానీ, బొంతు రాజశేఖర్, గొల్ల జయరాజ్ సింగ్, అడిదల శ్యామల, కోటిపల్లి సురేష్, జిల్లెళ్ల దిలీప్, బర్రి జయరాజు, షేక్ యాకూబీబీ, సిర్రా కాంతమ్మ, సఖినేటిపల్లి సురేష్, షేక్ అభేధాసుల్తానా పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు.

ఎమ్మెల్సీలు కవురు, వంకాలకు సత్కారం

స్థానిక సంస్థల ప్రతినిధుల కోటాలో ఇటీవల ఎమ్మెల్సీలుగా గెలిచిన కవురు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్‌లు కౌన్సిల్ సమావేశాని హాజరయ్యారు. తమకు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. కౌన్సిలర్లు ఒకొక్కరి వద్దకు వెళ్లి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సమావేశంలో కౌన్సిల్ తరఫున ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో నూతన ఎమ్మెల్సీలను ఘనంగా సత్కరించారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నరసాపురం రూరల్: గ్రామాల్లోని నిరుద్యోగులు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని స్కిల్ హబ్ కళాశాల ఇన్ చార్జ్ టి.ప్రేమ్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆశయం మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ శిక్షణా తరగతులు ఉచితం నిర్వహిస్తుందన్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగులు గ్రామ వలంటీర్ల ద్వారా ఏపీఎస్ఎస్‌డీసీ స్కిల్ హబ్ అనే యాప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ ప్లంబర్, చేతి ఎంబ్రాయిడరీ, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, అసిస్టెంట్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ టెక్నిషియన్ కంప్యూటర్ సిస్టం, అక్వా ల్యాబ్ టెక్నికల్ సూపర్‌వైజర్ తదితర ట్రేడుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, బోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. గ్రామాల్లోని నిరుద్యోగులు మరిన్ని వివరాల కోసం గ్రామ వలంటీర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

పెనుగొండ: చిరుధాన్యాలతో పోషణ లభించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం జరుగుతుందని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పెనుగొండ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు ఎం.విజయలక్ష్మీ, కె.పద్మావతి, వి.లక్ష్మీ కాంతం, బాలం కనకదుర్గ, కే కృష్ణవేణి, యర్రా ఆదిలక్ష్మీ, డి.కుమారి పాల్గొన్నారు.

మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి

నరసాపురం రూరల్: మద్యపానం, పొగాకు ఉత్పత్తుల వాడకం నిర్మూలన అందరి బాధ్యతగా స్వీకరించాలని శ్రీవైఎన్ కళాశాల పాలకవర్గ సభ్యులు ఆర్‌వీ సుబ్బారావు అన్నారు. బుధవారం ఎల్బీచర్ల గ్రామంలో శ్రీవైఎన్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మద్యపానం, పొగాకు ఉత్పత్తుల వాడకంపై అవగాహనను పెంపొందిస్తూ చేపట్టిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రధాన రహదారుల మీదుగా మత్తుపానీయాల వ్యతిరేక నినాదాలు చేస్తూ, అక్షరాస్యతా ప్రాముఖ్యతను తెలియజేస్తూ చేపట్టిన ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ మత్తుపదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేస్తూ అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ఎస్.యాకోబు, వంశీ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో విద్యార్థి ప్రతిభ

పాలకొల్లుసెంట్రల్: గొల్లలమామిడి డీఆర్‌కే రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో గత నెల 13న జరిగిన నన్నయ్య యూనివర్శిటీ సాఫ్ట్‌బాల్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ కమిటీ సెలక్షన్లో కళాశాల డిగ్రీ విద్యార్థి ఎ.వి జయ్‌కుమార్ యూనివర్శిటీ టీంకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. విజయ్‌కుమార్ ఏప్రియల్ 4దీన పంజాబ్‌లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఎం.రామకృష్ణ, పీడీ జి.మహేష్ తదితరులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నరసాపురం బ్రాంచి, కోవెల వారి వీధి, స్టీమర్ రోడ్డు, నరసాపురం, ప.గో.జిల్లా-534275. ఫోన్ : 08814-273267

డిమాండ్ నోటీసు

UBI/NSP/13(2)/2023 Date : 20.03.2023

1) శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు (ఋణగ్రహీత), డి.నెం.6-12-18, పొలంకి మాణిక్యం వీధి, క్యాపిటల్ స్టూడియో ఎదురుగా, నరసాపూర్-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
2) శ్రీమతి కోట్ల [illegible] (హామీదారు) డి.నెం.6-12-18, పొలంకి మాణిక్యం వీధి, క్యాపిటల్ స్టూడియో ఎదురుగా, నరసాపూర్-534275, పశ్చిమ గోదావరి జిల్లా.
3) శ్రీమతి కోట్ల శ్రీ వైష్ణవి [illegible] (హామీదారు) డి.నెం.6-12-18, పొలంకి మాణిక్యం వీధి, క్యాపిటల్ స్టూడియో ఎదురుగా, నరసాపూర్-534275, పశ్చిమ గోదావరి జిల్లా.

అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ నోటీసు – [illegible] తేది. 27.02.2023 న [illegible]

[illegible] తేది. 28.02.2023 న [illegible]

సౌకర్యం యొక్క స్వభావం & ఖాతా నెంబరు	మంజూరు చేయబడిన బకాయి	తేది.27.02.2023 నాటికి బకాయి మొత్తం
SOD Limit A/c No.038231100000177	రూ.3,00,00,000.00	రూ.3,03,87,210.20
Bank Guarantee Limit	రూ.1,25,00,000.00	రూ.74,61,051.00
మొత్తం	రూ.4,25,00,000.00	రూ.3,78,48,261.20

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మొత్తము రూ.3,78,48,261.20 పై [illegible] తేది.01.01.2023 నుండి [illegible] ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని [illegible]

ప్రాథమిక హామీ : పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపూర్, క్యాపిటల్ స్టూడియో ఎదురుగా [illegible]

కొలేటరల్ హామీ : [illegible]

ఆస్తి-1 : నరసాపూర్, [illegible], హౌసింగ్ బోర్డ్ రోడ్డు, [illegible] డి.నెం.16-4-62/11 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. (రిజిస్టర్డ్ దస్తావేజు నెం.3200/2000) హద్దులు : [illegible]

ఆస్తి-2 : [illegible] డి.నెం.7-30-1 [illegible] 635 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.17, పడమర : 33 అడుగుల రోడ్డు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.13.

ఆస్తి-3 : నరసాపూర్, [illegible], హౌసింగ్ బోర్డ్ రోడ్డు, [illegible] డి.నెం.16-4-62/11 [illegible] 462/1బి వద్ద గల 2420 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. హద్దులు : [illegible]

ఆస్తి-4 : నరసాపూర్, [illegible] డి.నెం.13-3-6/4 ఎదురుగా, ఆర్.ఎస్.నెం.167/3 & 162/1బి & 162/1ఎ & 162/2 వద్ద గల 3033.00 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. హద్దులు : [illegible]

ఆస్తి-5 : నరసాపూర్, [illegible] డి.నెం.13-3-6/4 ఎదురుగా, ఆర్.ఎస్.నెం.167/3 & 162/2 వద్ద గల 3033.00 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. హద్దులు : [illegible]

ఆస్తి-6 : నరసాపూర్, [illegible], హౌసింగ్ బోర్డ్ రోడ్డు, [illegible] డి.నెం.16-4-62/11 [illegible] 462/1బి వద్ద గల 2420 [illegible] శ్రీ కోట్ల వెంకట రామకృష్ణ రావు గారికి చెందినది. [illegible]

ఆస్తి-7 : [illegible]

[illegible]

సం/- [illegible] అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసాపురం బ్రాంచి